*శ్రీమతే నారాయణాయనమః*
*శ్రీమతే రామానుజాయనమః*

*పెరియాళ్వారులు సాయించిన తిరుప్పల్లాండు పాశురాలు.*

*పెరియాళ్వార్ తనియన్:*

**గురుముఖ మనధీత్య ! ప్రాహవేదా నశేషాన్ !**
**నరపతి పరిక్లుప్తం ! శుల్క మాదాతుకామః !**
**శ్వశుర మమర వంద్యం! రంగనాథస్య సాక్షాత్ !**
**ద్విజకుల తిలకం ! తం విష్ణుచిత్తం నమామి !!**

**తాత్పర్యము:**

మధురా నగరికి రాజైన వల్లభరాయలవారు అసలు భగవంతుడెవరో తెలుసుకొనుటకై విద్యాశుల్కమును ఏర్పరచిరి. అది పొందుటకు ఇచ్ఛగలవారై గురువుల యొద్ద వేద విద్య నేర్చుకొనకయే, శ్రీమన్నారాయణమూర్తి సాక్షాత్కరించి సభకు వెళ్ళి ఉపన్యసించమని ఆజ్ఞయివ్వగా ~ వారియొక్క అనుగ్రహముచే, స్వామివారి అనుజ్ఞబడసి, వేదవిద్వత్ సభా మండలమున శ్రీమన్నారాయణుడే పరతత్వమనియు,సర్వ వేద జనకుడనియూ, చతుర్ముఖబ్రహ్మకు వేద శాస్త్రములను ఉపదేశించి ఆయనను స్మరించుటకు మాత్రమే తోచువాడనియు , సకల వేదశాస్త్ర ప్రమాణములతో ఉపన్యాసము చేసి పరతత్వము నిరూపించియుండిన ఈ విష్ణుచిత్తులు అనబడే పెరియాళ్వారు శ్రీరంగనాధస్వామి వారికి తమ కొమార్తె గోదాదేవిని అర్పించి మామగారు అయివుండిరో, దేవతలందరిచేత పూజనీయులై నమస్కరింపబడిరో, అట్టి బ్రాహ్మణ వంశములలో విశిష్టులైన పెరియాళ్వారులకు నమస్కారము చేయుచున్నాను.

*పాండియ భట్టర్ తనియన్:*

**మిన్నార్ తడమదిళ్ శూళ్ !**
**విల్లిపుత్తూర్ ఎన్ఱు !**
**ఒరుకాల్ శొన్నార్ కళఱ్కమలం !**
**శూడినోమ్ !**
**మున్నాళ్ కిళి అఱుత్తానెన్ఱురైత్తోమ్ !**
**కీళ్మైయిని చ్చేరుం !**
**వళి అఱుత్తోమ్ ! నెఞ్జమే వన్దు!**

**తాత్పర్యము**:

నా యొక్క మనసా! నీవు అనుకూలించుటచేత దివ్య ప్రకాశముచేత పరిపూర్ణమై అత్యున్నత విశాల ప్రాకారములు కల శ్రీవిల్లిపుత్తూరను శ్రీ పెరియాళ్వార్ అవతరించిన దివ్యదేశముయెక్క తిరునామమును అనుసంధించిన శ్రీవైష్ణవుల పాదారవిందములను శిరోభూషణములుగా ధరించితిమి. మరియు పూర్వము పాండ్యభూపతి పరికల్పించిన విద్యాశుల్కమును -శ్రీమన్నారాయణుడే పరతత్వమని సిద్ధాంతము ప్రతిపాదించి -స్వీకరించిరని పెరియాళ్వార్ల ప్రభావమును నాలుకతో అనుసంధించి అందుచే నీ యెక్క అనుగ్రహముచేత పెరియాళ్వార్ సంబంధమేర్పడి అథఃపతనహేతువగు హేయమార్గములను పొందకుంటిమి.

***పాండియ భట్టర్ తనియన్:***

**పాణ్డియన్ కొణ్డాడ ! ప్పట్టర్ పిరాన్ వన్దానెన్ఱు !**
**ఈణ్డియ శఙ్గం ! ఎడుత్తు ఊద ! వేణ్డియ**
**వేదఙ్గళ్ ఓదివిరైన్దు ! కిழி అఱుత్తాన్ !**
**పాదఙ్గళ్ ! యాముడైయ పత్తు:**

**తాత్పర్యము**:

సర్వాంతర్యామియైన ఆ నారాయణుండొక్కడే ఆరాధ్య దైవమని పెరియాళ్వార్ నిర్ణయించిన వెంటనే, పాండ్యరాజైన వల్లభ రాయలు వైదిక సార్వభౌములైన పెరియాழ்వార్లను ప్రశంసించగా జయ శంఖారావములు దిక్కులదరగా మ్రోగుచుండగా విద్యాశుల్కము
తెగి వచ్చి పెరియాళ్వారైన భట్టనాథుల పాదములపైన బడెను. ఆ పెరియాழ்వార్ల దివ్య
పాదారవిందములే మనకు శరణ్యము.

***తిరుప్పల్లాండు ~ 1వ పాశురం:***

**పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు ~**
**పలకోడి నూరాయిరమ్ !**
**మల్లాణ్డ తిణ్డోళ్ మణివణ్ణా!**
**ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు !!**

***తిరుప్పల్లాండు ~ 2వ , 3వ పాశురాలు:***

**అడియోమోడుం నిన్నోడుం!**
**పిరివిన్ఱి ఆయిరం పల్లాణ్డు!**
**వడివాయ్ నిన్ వలమార్బినిల్ !**
**వాழ்గిన్ఱ మఙ్గైయుం పల్లాణ్డు !**
**వడివార్ శోదివలత్తుఱైయుం !**
**శుడరాழியుం పల్లాణ్డు !**
**పడైపోర్ పుక్కుముழఙ్గుం !**
**అప్పాఞ్చశన్నియముం పల్లాణ్డే !!**

**తాత్పర్యము:**

యుద్ధమునందు సిద్ధులైన మల్లురను మారణచేసి, చాణూర ముష్టికులను సంహరించి, ఇంద్రనీల మణి వలె శరీర కాంతి కలిగిన వాడా! ధృడ భుజబలశాలీ! శ్రీమన్నారాయణా! నీ శక్తి సామర్థ్యములచేత వారిని
ఓడించిన నీకు, అనేక సంవత్సరములు, అనేక వేల సంవత్సరములు, అనేక వేల బ్రహ్మ సంకల్పముల వరకూ
మంగళమగుగాక! చిరంజీవ! చిరంజీవ!
నీ యొక్క ఎర్ర తామరలవంటి చరణ ద్వయమునకు ఎవరి దృష్టి తగులకుండా శ్రీ రక్ష కలుగుగాక
నీ పాదదాసులమైన మాతో నీకు కల్పాంతములవరకూ, యుగాంతములవరకూ, ఎడతగని అవిచ్ఛన్నమైన
సంభంధము నిత్యమూ యుండుగాక, స్వామీ! నీ వక్షస్థలమందు క్షణమైన విడువక కుడిభాగమున వేంచేసియున్న

నిత్యయౌవనశాలినియగు
శ్రీ మహా లక్ష్మీదేవి ఎల్లప్పుడూ వుండుగాక! సహస్ర కాంతులతో వెలుగుచు శత్రునిరసనము చేయుచుండు చక్రము నీ కుడిచేతియందు నిత్యమూ ఉండుగాక! యుద్ధమున ఆయుధమై ప్రవేశించి రాక్షసుల హృదయములను బ్రద్దలుచేయునట్లు ధ్వని చేయు పాంచజన్య మహా శంఖము నీ యొక్క ఎడమచేతియందు నిన్ను వదలక ఉండుగాక!

**గమనిక** :

పై రెండు పాశురములు వేరువేరైనప్పటికి , రెండు కలిపి ఒకటిగా అనుసంధించవలెను.

***తిరుప్పల్లాండు ~ 3 వ పాశురము:***

**వాழాళ్పట్టు నిన్ఱీరుళ్ళీరేల్ !**
**వన్దు మణ్ణుం మణముమ్ కొణ్మిన్ !**
**కూழాళ్పట్టు నిన్ఱీర్గళై !**
**యెంగళ్ కుழువినిల్ పుగుదలొట్టోమ్ !**
**ఏழా ట్కాలుం పழிప్పిలోం నాంగళ్ !**
**ఇరాక్కదర్ వాழ் !**
**ఇలజ్గై పాழாళాగప్పడై పొరుదానుక్కు !**
**పల్లాణ్డు కూఱుదుమే !!**

**తాత్పర్యము:**

భగవంతుడైన ఆ విష్ణుదేవునికే మృత్సంగ్రహణము, కల్యాణోత్సవము మొదలుగాగల సేవలు చేయుటకై సిద్ధముగా ఉన్నాము. మాకు ఇతరములైన ప్రయోజనములు ఏమియులేవు. అన్య ప్రయోజనములు గలవారలను మా యొద్దకు రానీయము. ముందు యేడుతరములు రాబోవు యేడుతరములు నడుమ యేడుతరములు కలిపి మొత్తము ఇరువదియొక్కతరములపాటు అన్యదేవతా, అన్య సాధన,అన్య (తిరుమంత్రముతప్ప) మంత్ర స్పర్శ ,లేక వున్నవారమైన మేము అతి సుందరమై అందముల చిందించుచు రాక్షస సమూహములకు నిలయమైయున్న, లంకాపట్టణమునకువెళ్ళి
రాక్షస సంహారము చేసి ఆలంకానగరమును పాడుపడినట్లుగా చేసిన ఆ శ్రీ రామచంద్రమూర్తికీ మంగళా శాసనము ఎవ్వరూ చేసియుండలేదు సుమా! భాగవతోత్తములారా! శ్రీరామచంద్రుడైన నారాయణమూర్తికి మంగళాశాసనము చేయుదము రండు, రండు. ,

***తిరుప్పల్లాండు ~ 4వ పాశురం:***

**ఏడు నిలత్తిల్ ఇడువదన్ మున్నం వందు !**
**ఎంగళ్ కుழாమ్పుగుందు !**
**కూడు మనముడై యార్ కళ్ !**
**వరంబొழி వన్దొల్లై క్కూడుమినో !**
**నాడు నగరముం నన్గఱియ!**
**నమో నారాయణాయ ఎన్ఱు !**
**పాడు మనముడై ప్పత్తరుళ్ళీర్ !**

**వన్దు పల్లాణ్డు కూఱుమినే:**

**తాత్పర్యము:**

స్థూల సూక్ష్మ రూపములను పొందు యీ శరీరము తనకు కారణమైన మూల ప్రకృతిలో చేరకముందే (అనగా నశ్వరమైన శరీరమును విడిచి ఆత్మ కేవలత్వమును -కేవలమైన ఆత్మ చేయదగిన కైంకర్యము యేమి మిగులనందున-చెందకమునుపే)
సాంసారిక స్వానుభవ కృత్యములను (ఆత్మ యొక్క కైవల్యానుభూతిని) వదలివేసి, భగవద్గుణానుభవమును పొంది భగవత్కైంకర్యపు రుచి మరిగియున్న చేతనులారా! రండు! వచ్చి మాలో నొకరుగా చేరుడు! దిక్కులంతటా ధ్వనించునట్లు అందరకూ వినిపించు రీతిగా "నమో నారాయణయ" అని పాడుచూ మంగళాశాసనము చేయుటకు పేంచేయండి

***తిరుప్పల్లాండు ~ 5వ పాశురం:***

**అణ్డక్కులత్తుక్కు అదిపతియాగి !**
**అశుర రిరాక్కదరై !**
**ఇణ్డ క్కులత్తై యెడుత్తుక్కళైన్ద !**
**ఇరుడీ కేశన్ తనక్కు!**
**తొణ్డక్కులత్తిలుళ్ళీర్!**
**వన్దడి తొ(ర్రదు, ఆయిరనామం శొల్లి !**
**పణ్డక్కులత్తై త్తవిర్ న్దు !**
**పల్లాణ్డు పల్లయిరాత్తా ణ్డెన్మినే !!**

**తాత్పర్యము:**

బ్రహ్మాండములన్నింటికీ నాయకుడై, దుష్టులైన రాక్షససమూహములను అసంఖ్యాకుల నందరినీ నిర్మూలించిన ఆ హృషీకేశుని (మన ఇంద్రియములను స్వరూపానురూపముగా నిగ్రహించి నియమించువాడైన వాని)యొక్క దాస్య కైంకర్యమును నిరంతరాయముగాజేయుటకై నియమింపబడియున్న మీరందరూ మాతోకలసి వాని యొక్క సహస్ర నామ స్తోత్రమును నోరారా సమిష్టిగా గానము చేయుచు పూర్వము భగవద్విముఖులై అహంకార మమకారములకు లోబడియున్న స్వభావమును వీడి స్వామి తిరుపాదములను సేవించి మంగళాశాసనము చేయుటకు రావలయును.

***తిరుప్పల్లాండు ~ 6వ పాశురం:***

**ఎన్దై తన్దై తన్దై తన్దై తమ్మూత్తప్పన్ !**
**ఏ(ర్ర పడికాల్ తొడఙ్గి !**
**వన్దు, వ(ర్రివ(ర్రి ఆళ్ చెయ్ గిన్ఱోం!**
**తిరువోణ త్తిరువి(ర్రవిల్ అన్దియంబోది లరియురువాగి!**
**అరియై అ(ర్రిత్తవనై !**
**పన్దనైతీర ! ప్పల్లాణ్డు, పల్లాయిరత్తాణ్డెన్ఱు పాడుదుమే!!**

**తాత్పర్యము:**

ఏడేడు తరములనుండి, ఇంకా అనేక తరములనుండి, మా వంశీయులము, పెరుమాళ్ళకు అంతరంగ దాస్య కైంకర్యము

చేయుటయే మా యొక్క జీవన విధానముగా నున్న వారము. పరమ భాగవతోత్తములారా! వేంచేయండి. పవిత్రమైన శ్రవణానక్షత్ర ఉత్సవము నందు అసురసన్ధ్యా సమయమున బలముపుంజుకొనెడువాడు, ప్రహ్లాదాళ్వాన్ పట్ల ద్వేషబుద్ధి కలిగినవాడైన హిరణ్యకశిపుని చీల్చి సంహరించిన
శ్రీమన్నారాయణమూర్తి నాల్గవ అవతారమైన శ్రీ నరసింహస్వామికి బడలికతీరునట్లు యుగ యుగాంతములవరకూ ఉండునట్లు మంగళా శాసనము చేయుదము.

***తిరుప్పల్లాండు ~ 7వ పాశురం:***

**తీయిల్ పొలిగిన్ఱ శెఞ్జుడరాళ్ళి !**
**తిగళ్గ్ తిరుచ్చక్కరత్తిన్ !**
**కోయిల్ పొరియాలే యొర్ట్టుణ్డునిన్ఱు !**
**కుడికుడి ఆట్చెయ్ గిన్ఱోమ్ !**
**మాయప్పొరుపడై వాణనై !**
**ఆయిరన్తోళుం పొళ్లికురుదిపాయ !**
**శుళ్ఱత్తియ ఆళ్లివల్లానుక్కు ! పల్లాణ్డు కూఱుదుమే !!**

**తాత్పర్యము:**

మా ఆచార్య కృపవలన, సూర్యచన్ద్రాగ్నులకన్న గొప్పదైన కాంతిపుంజములను వెదజల్లు సుదర్శన చక్రము యొక్క దివ్యాలయమైన వలయచిహ్నము మా యొక్క భుజముపైన ముద్రింపబడినది.
మేము పెరుమాళ్ళకు వంశానుగతముగా దాసులమై కైంకర్యము చేయుచున్నాము. భగవద్భాగవత సమాశ్రయణముల తిరస్కరించి అపసవ్యమార్గమున వేయి భుజములతో యుద్ధము చేయవచ్చిన బాణాసురుని యొక్క భుజములను తన సుదర్శన చక్రముచేత చేధింపజేసి ధార ధారలుగా శోణితము స్రవింపజేసి ఆ సుదర్శనాళ్వానుకు నియామకుడై నిల్చిన మా కులనాధుడైన స్వామికి మంగళాశాసనము పాడుదుముగాక !

***తిరుప్పల్లాండు ~ 8వ పాశురం:***

**నెయ్యిడై నల్లదోర్ శోఱుం !**
**నియతముమ్ అత్తాణి చ్చేవగముమ్ !**
**కైయడైక్కాయుం ! కళ్ళుత్తుక్కుప్పూణొడు కాదుక్కుకుణ్డలముమ్ !**
**మెయ్యిడ నల్లదోర్ శాన్దముం తన్దు !**
**ఎన్నై వెళ్ళుయిరాక్కవల్ల !**
**పైయ్యుడై నాగ ప్పగై క్కొడియానుక్కు !**
**పల్లాణ్డు కూఱువనే !**

**తాత్పర్యము:**

పెరుమాళ్ళు నాకుగల అల్ప గుణములను అన్నింటిని త్రుంచివైచి, నేతియందు మునిగి తేలుచున్న స్వామియొక్క శేషప్రసాదమును కృపచేసి, నన్ను శుద్ధ స్వభావితుని గావించి, తమతో ఎడబాటు లేకుండగ తమ కైంకర్యమును, తమ శ్రీహస్తముచేత ప్రసాదించు తాంబూలమును ,కంఠాభరణమును, కర్ణాభరణములును అనుగ్రహించి దేహాలంకరణకు దివ్య

చందనాదులను దయచేసిన ఆ సర్పమునకు విరోధియైన గరుడాళ్వారుల గుర్తు ధ్వజముపైనగల గోవిందునకు మంగళాశాసనము పాడుచూ ఉన్నాము.

***తిరుప్పల్లాడు ~ 9వ పాశురం:***

**ఉడుత్తు క్కళైన్ద నిన్ పీదగవాడై యుడుత్తు ! క్కలత్తదుణ్డు ! తొడుత్త తుழాయ్ మలర్ శూడిక్కళైన్దన ! శూడుమిత్తొణ్డర్ గళోమ్ !**
**విడుత్తదిశై క్కరుమమ్ త్తిరుత్తి !**
**త్తిరువోణ త్తిరువిழవిల్ !**
**పడుత్త పైన్నాగణై పళ్ళికొణ్డానుక్కు !**
**ప్పల్లాణ్డు కూఋదుమే !!**

**తాత్పర్యము:**

స్వామీ! దేవరవారు ధరించి విడిచిన పట్టుపీతాంబరములు ధరించి, దేవరవారి భుక్త శేషమును మహాప్రసాదముగ స్వీకరించి, దేవరవారు ధరించివిడిచిన మాలికలను ధరించి, దేవరవారి కైంకర్యములందు అనవరతము అన్వయించెడు దాసులమైన మేము దేవరవారు నియమించిన సకలకార్యములందును యేమరక చేయుచుండు వారము. శ్రవణా నక్షత్రోత్సవమునందు,
ఆదిశేషునియొక్క పడగలన్నీ విప్పబడియుండగా స్వామి అందు శయనించిరే! వారికి దృష్టిదోషము రానీయకుండుటకొరకు రక్ష పెట్టుచున్నాము.

***తిరుప్పల్లాండు ~ 10వ పాశురం:***

**ఎన్నాళ్ ఎమ్బెరుమాన్ !**
**ఉన్దనుక్కడియోమ్ ఎన్ఱెழుత్తుప్పట్ట అన్నాళే ! అడియోజ్గ ళడిక్కుడిల్ !**
**వీడు పెఱ్ఱుయ్ న్దదుకాణ్ !**
**శెన్నాళ్ తోఱ్ఱి ! త్తిరుమదురైయుళ్ శిలైగునిత్తు !**
**ఐన్దలైయ పై న్నాగత్తలై పాయ్ న్దవనే ! ఉన్నైప్పల్లాణ్డు కూఋదుమే !!**

**తాత్పర్యము:**

మమనాథా! సర్వశేషివగు నీకు మేము శేషభూతులమని ఒడంబడిక పత్రము యేనాడు వ్రాసియిచ్చితిమో ఆ నాటి నుండే మాయొక్క పుత్రపౌత్రాదికముతో గూడ అహంభావమును తత్సంబంధిత ఐశ్వర్య కైవల్యములను విడచి తరించితిమి. శుభదినమగు రోహిణి నక్షత్రమందు
ఆవిర్భవించి, మధురానగరమందు విజయముచేసి ధనుస్సువంచి బాణము సంధించి ఆకర్ణాంతముయీడ్చి యెక్కుపెట్టి , నరకజరాసంధ కంసాది రక్కసుల పరిమార్చి పంచ శీర్షములు గల కాళీయుని పాదములచే మర్దించి వాని అహంకారమును పోగొట్టిన ఓ కృష్ణపరమాత్మా! దేవరవారికి నిత్యనిరవద్య మంగళము కలుగుగాక అని పాడుచున్నాము.

***తిరుప్పల్లాండు ~ 11వ పాశురం:***

**అల్వழக்కొన్నుమిల్లా ! అణికోట్టియర్ కోన్ ! అబిమానతుంగన్ శెల్వనైప్పోల !**
**తిరుమాలే నానుమ్ ఉనక్కు ప్పழవడియేన్ !**
**నల్వగై యాల్ నమోనారాయణా వెన్ఱు !**
**నామం పల పరవి ! పల్వగైయాలుం పవిత్తిరనే ! ఉన్నై ప్పల్లాణ్డు కూఱువనే !!**

**తాత్పర్యము:**

హే శ్రియఃపతీ! దేహాత్మభ్రమాది దోషములకు దూరులై , భూదేవికి సుందరాభరణమువంటి శ్రీగోష్టీపురమున నివసించు భాగవతులకు
నాయకులై , శ్రీవైష్ణవాభిమానముచే అత్యున్నతులైన , జ్ఞానభక్తివైరాగ్యాది దివ్య సంపత్పరిపూర్ణులైన శ్రీ శెల్వనంబి వలె నేనును దేవరవారికి పురాతనదాసుడను కనుక, అనేకవిధములుగ పరిశుద్ధరూపుడవైన సర్వస్వామి!
అనన్యోపాయోపేయత్వములచేత మిమ్ము ఆశ్రయించి నాకు నేను శేషభూతుడనుకాను,దేవరవారికే సర్వవిధములుగా శేషభూతుడను అని సుదృఢాధ్యవసాయముకలిగి, దేవరవారి సహస్రనామములను కీర్తించుచు మంగళాశాసనము చేయుచున్నాను.

***తిరుప్పల్లాండు ~ 12వ పాశురం:***

**పల్లాణ్డెన్ఱు పవిత్తిరనై ! ప్పరమేట్టియై ! శార్ఙ్గమెన్నుమ్ విల్లాణ్డాన్ తన్నై !**
**విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ విరుమ్బియశొల్ !**
**నల్లాణ్డెన్ఱు నవిన్ఱురైప్పార్ !**
**నమో నారాయణాయ ఎన్ఱు !**
**పల్లాణ్డుం పరమాత్మనై !**
**శూழ్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే !!**

**తాత్పర్యము:**

సర్వ విధములుగ పరిశుద్ధస్వభావుడు, శ్రీవైకుంఠమున నిత్యనివాసము చేయువాడును, శ్రీ శార్ఙ్గమను విల్లును తనయాధీనమున నుంచుకున్నవాడును అగు సర్వేశ్వరునిగూర్చి శ్రీవిల్లిపుత్తూర్ నగరవాసియగు విష్ణుచిత్తుడని నామాంతరముగల రామాండర్ అత్యంత ప్రేమప్రకర్షచేత పల్లాణ్డు (వాழి) యని చేసిన యీ మంగళాశాసనమాలికను , మనకు యింతటి అభ్యుదయకాలముగదా యని ఆదరముతో నిత్యము అనుసంధించువారలు 'మంత్రం స ప్రణవం ప్రణామ సహితం ప్రావర్తయ' అన్నట్లు నమోనారాయణాయ అను మంత్రము అనుసంధించుచు ఆ పరాత్పరుని పరివేష్టించి, కాలతత్వమున్నంతవరకు మంగళాశాసనములు చేయదగినదైన పరమపదమును పొందెదరు. యెల్లరకు జయమగుగాక! మంగళమగుగాక!సర్వవిధ సంపత్సమృద్ధులు పొందెదరుగాక!

**శ్రీ పెరియాళ్వార్ తిరువడిగళే శరణం ఆழ్వార్ ఎంబెరుమానార్ జీయర్ దివ్య తిరువడి గళే శరణం.**